క్లుప్తంగా

ఎస్‌డబ్ల్యూపీసీల పరిశీలన



బొద్దాంలో ఎస్‌డబ్ల్యూపీసీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు

రాజాం: బొద్దాం, శ్యాంపురం గ్రామాల్లోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను (ఎస్‌డబ్ల్యూపీసీ) ఎంపీడీఓ వి. శ్రీనివాసరావు గురువారం పరిశీలించా రు.ఈ సందర్భంగా అక్కడి క్లాప్‌మిత్రలకు పలుసూచనలు చేశారు. కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలని, రోజూ గ్రామాల్లో ఇంటింటి నుంచి తడి, పొడిచెత్త వేర్వేరుగా సేకరించాలని, చెత్త నుంచి సేంద్రియ ఎరువు తయారు చేయాలని సూచించారు. కేంద్రాల వద్ద మొక్కలు నాటాలని, కూరగాయల సాగు చేయించాలని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఎంపీడీఓ వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

మర్యాదపూర్వక కలయిక



ఎస్‌టీఓను సత్కరిస్తున్న పెన్షనర్లు

రాజాం: స్థానిక ట్రెజరీ కార్యాలయంలో సబ్ ట్రెజరర్‌గా విధుల్లో చేరిన ఐ.రమేష్‌ను ప్రభుత్వ పెన్షనర్ల రాజాం ప్రాంతీయ కార్యవర్గ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్‌టీఓకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికి, శాలువతో సత్కరించారు. కార్యాలయం ద్వారా సకాలంలో సేవలందించాలని కోరారు. రాజాం ప్రాంతీయ పెన్షనర్ల యూనియన్ అధ్యక్షుడు గౌరీశంకరరావు, ఉపాధ్యక్షుడు జరజాన నీలయ్య, ప్రధాన కార్యదర్శి డోల అప్పలనాయుడు, సహాయ కార్యదర్శి ఉదయ్‌కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



బాడంగి మండల ఏఓ సూర్యప్రకాష్

బాడంగి: మండల వ్యవసాయధికారిగా (ఏఓ) జి.సూర్యప్రకాష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పాడేరు డీఏఓ కార్యాలయం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇదివరకు ఇక్కడ ఏఓగా పనిచేసిన కె.శిరీష సాలూరుకు బదిలీ అయ్యారు. ఏఓ సూర్యప్రకాష్‌కు ఏఈఓలు, వీఏఏలు, బదిలీ అయిన ఏఓ శిరీష స్వాగ తం పలికారు.

రాజాం ఏఓగా రఘునాథ్



రాజాం మండల ఏఓ రఘునాథ్

రాజాం: రాజాం మండల వ్యవసాయశాఖ అధికారిగా సీహెచ్.రఘునాథ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన ఏ.రేణుకాసాయికి శ్రీకాకుళం బదిలీ అయ్యింది. ఆమె స్థానంలో చీపురుపల్లి నుంచి రఘునాథ్ ఇక్కడికి వచ్చారు.ఏఓ రఘు నాథ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం వ్యవసాయశాఖ కార్యాలయంలో మండలంలోని వీఏఏలతో సమీక్షించారు.


యోగా పోటీల్లో రాష్ట్రస్థాయి విజేతకు సత్కారం



సాయికృష్ణను సత్కరిస్తున్న ఎమ్మెల్యే బేబీ నాయన, తదితరులు

బొబ్బిలి: యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీల్లో బొబ్బిలికి చెందిన శనపతి సాయికృష్ణ ప్రథమ స్థానం సాధించాడు. ఆయన్ని ఎమ్మెల్యే బేబీ నాయన కోటలో గురువారం ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు రౌతు రామమూర్తి, సుంకరి సాయిరమేష్, గెంబలి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగించుకోండి



మాట్లాడుతున్న సీనియర్‌సివిల్ జడ్జి రాజేష్ కుమార్

బొబ్బిలి: స్థానిక కోర్టులో జూలై 7వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి టి.వి.రాజేష్‌కుమార్ పిలుపునిచ్చారు.స్థానిక కోర్టులో న్యాయవాదులు, పోలీసు అధికా రులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌అదాలత్‌లో అన్ని రకాల సివిల్, రాజీ కాదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. కక్షిదారులకు ఈ విషయం చెప్పాలని పోలీసులకు సూచించారు. ఈఅదాలత్ వల్ల విలువైన సమయం, డబ్బు ఆదా అవుతాయని, కక్షిదారులంతా గమనించాలన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్రవంతీ జానకిరామ్, అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి ఎం.రోహిణీ రావు,న్యాయవాదులు, ఎక్సైజ్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

- చెరకు సాగుపై రైతుల్లో అనాసక్తి
- పెట్టుబడి ఎక్కువ, ఆదాయం తక్కువ
- క్రమంగా తగ్గుతున్న సాగు విస్తీర్ణం
- కొరవడిన ప్రభుత్వ ప్రోత్సాహం



రేగిడి మండలం వన్నలి సమీపంలో చెరకు మొక్కపంట

సంతకవిటి మండలంలోని బొద్దూరు సమీపంలో సాగులో ఉన్న చెరకు పంట



చేదెక్కిన చెరకు..!

రాజాం: ఉమ్మడి విజయనగరం జిల్లాలో చెరకు పంట సాగు గణనీయంగా తగ్గుముఖం పడుతోంది. చెరకు క్రషింగ్ ఫ్యాక్టరీ ఉన్న రాజాం నియోజకవర్గంలో సైతం ఈ పంటపై రైతులకు ఆసక్తి కనబరచడం లేదు. 20 ఏళ్ల క్రితం ఈ ప్రాంత రైతులు చెరకుసాగుపై ఎంతో ఆసక్తి చూపే వారు. ఇప్పుడు ఆ రైతులే పెదవి విరుస్తున్నారు. ఏటా సాగు విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. గతేడాది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికారికంగా 6,500 హెక్టార్ల మేర చెరకు పంట సాగు చేయగా, రాజాం నియోజకవర్గంలో 1,400 హెక్టార్లలో సాగు చేశారు. అత్యధికంగా రేగిడి మండ లంలో 612 హెక్టార్లలో రైతులు సాగు చేశారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో ఆ జోస్ కనిపించడంలేదు. ఈ ఏడా ది ఖరీఫ్‌లో జిల్లా వ్యాప్తంగా 3,500 హెక్టార్లకు సాగు విస్తీర్ణం పడిపోయింది. ఇందులో రాజాం నియోజకవ ర్గంలో ప్రస్తుతం 940 హెక్టార్లలో మొక్క పంట సాగులో ఉంది. ఇందులో అత్య ధికంగా రేగిడి మండలంలో 520 హెక్టార్లు, సంతకవిటిలో 180 హెక్టార్లు, రాజాం, వంగర మండలాల్లో 140 హెక్టార్లలో పంటసాగులో ఉంది. గతేడాది చెరకు టన్నుకు రేగిడి మండలంలోని సంకిలి ఈఐడీ ప్యారీ చెరకు ఫ్యాక్టరీ రూ. 3151 ధర నిర్ధారించిం ది. బెల్లం ధర గతంలో టన్ను రూ.36వేల నుంచి రూ. 38 వేలు ఉంటే ఈ ఏడాది రూ.45 వేలకు చేరుకుంది. చెరకు మద్ద తుగా కనిపిస్తున్నప్పటికీ పెట్టుబడులు అధికంగా ఉండడం, దిగుబడి లో నాణ్యత లేకపోవడం, దిగుబడి తగ్గడంతో రైతుల్లో అనాసక్తి కనిపిస్తోంది. వీటికి తోడు రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడం, ఎరువుల కొరత అధికంగా ఉండడం పెద్ద సమస్యగా మారింది. గత ప్రభుత్వంలో రైతు భరోసా పథకం పేరుతో రైతులకు ఏడాదికి రూ.13,500 పెట్టుబడి సాయం, వ్యవసాయ పరికరాల కొనుగోలుకు రుణాలు అందేవి. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతు భరోసా, వ్యవసాయ పరికరాలు అందలేదు. పెట్టుబడి, కూలీల ఖర్చులకు కూడా రైతుల వద్ద డబ్బులు లేవు. ఎకరా చెరకు సాగు కు రూ.40వేలకు పైగా ఖర్చవుతోంది.10 నుంచి 11నెలల పాటు పంట సాగు కాలం ఉంటుంది. ఇంటిల్లపాది కష్టపడాలి. ఈ పంట సాగుచేస్తే రబీలో మరో పంట వేసే అవకాశం లేదు. ఇనుప తెగుళ్లు, కుళ్లు తెగుళ్లు, నల్లిబీడలు వంటివి పంటను ఆశిస్తే పంట మొత్తం నాశనమ వుతుంది. పంట కటింగ్‌కు ఇతర ప్రాంతాల కూలీలను తీసుకురావాలి. ఫ్యాక్టరీ యాజమాన్యం సకాలంలో కటింగ్ ఆర్డర్ ఇవ్వకుంటే పంట పాడ వుతుంది. కోసిన పంట సకాలంలో ఫ్యాక్టరీకి చేరకుంటే నాణ్యత తగ్గి, తూకం పడిపోతుంది. ఎకరాకు 40 టన్నులు దాటి దిగుబడి వస్తే రైతుకు గిట్టుబాటు అవుతుంది. ఫ్యాక్టరీ ఏమాత్రం కటింగ్ ఆర్డర్ ఇవ్వకున్నా రైతుకు నష్టమే.

చాలా కష్టం..

చెరకు పంట సాగు చాలాకష్టంతో కూడుకున్నది. ఆశించిన ఆదాయం రావడంలేదు. కూలీలు లభించడంలేదు. చెరకుకు బదులు వేరే పంటలు సాగుచేసుకుంటే బాగుంటుందని అనిపిస్తోంది. ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం.
– జివర వెంకటరావు, చెరకు రైతు, వన్నలి, రేగిడి మండలం

విత్తన సరఫరాలేదు

చెరకు పంట సాగుకు సంబంధించి ప్రభుత్వం నుంచి విత్తన సరఫరాలేదు. ఇక్కడ ఫ్యాక్టరీ ఇవ్వాల్సి ఉంది. లేనిపక్షంలో ఇతర రైతులు వద్ద తీసుకురావాలి. ఆ విత్తనం మొలకెత్తేవరకూ చాలా కష్టపడాలి. ఈ కష్టానికి తగిన ఫలితం దక్కాలంటే 11 నెలలు ఎదురుచూడాలి. అందుకే చెరకుసాగుపై ఆసక్తి తగ్గింది.
– కె.సురేష్‌కుమార్, చెరకు రైతు, కె.వెంకటాపురం, రేగిడి మండలం

అవగాహన కల్పిస్తున్నాం

చెరకు సాగుచేసే రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. డ్రోన్ వ్యవసాయం చెరకు సాగును సులభతరం చేస్తుంది. నియోజకవర్గంలో చెరకు పంట సాగుకు అనుకూల పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. పంట కాలం ఎక్కువ కావడంతో రైతులు ఆసక్తి చూపడం లేదు. ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారిస్తున్నారు.
– కె.చంద్రరావు, వ్యవసాయశాఖ ఏడీఏ, రాజాం

పరామర్శ



ఎరుకునాయుడు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్, రాజేష్

రేగిడి: మండలంలోని ఏ.వి.పురం గ్రామానికి చెందిన పైల ఎరుకునాయుడు ఇటీవల మృతిచెందారు. ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, రాజాం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి డాక్టర్ తలే రాజేష్ గురువారం పరామర్శించారు. ఎరుకునాయుడు మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగితెలుసుకుని, ప్రగాఢ సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో వైస్ ఎంపీపీలు టంకాల అచ్చెన్నాయుడు, నాయకులు వావిలపల్లి జగన్‌మోహనరావు, సర్పంచ్‌లు లెంక రాంబాబు, కరణం శ్రీనివాసరావు, గార రమణ, టంకాల ఉమాపాపినాయుడు, కెల్ల మన్మథరావు, ఎంపీటీసీ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ రుంకు కృష్ణంనాయుడు, రుంకు సత్యంనాయుడు తదితరులున్నారు.

సంతకవిటి ఏఓగా యశ్వంత్‌రావు



ఏఓ యశ్వంత్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వీఏఏలు

సంతకవిటి: మండల వ్యవసాయ అధికారిగా సి.బి.యశ్వంత్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించా రు. ఈయనకు వీఏఏలు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగ తం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నిత్యం అందుబాటులో ఉంటానని చెప్పారు.

గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ప్రచార కార్యదర్శిగా 'గణేష్'



గణేష్‌ను అభినందిస్తున్న సంఘ నాయకులు

తెర్లాం: ఉత్తరాంధ్ర జిల్లాల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం విజయనగరం జిల్లా ప్రచార కార్యదర్శిగా మండలంలోని ఆమిటి గ్రామానికి చెందిన తెర్లి గణేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉత్తరాంధ్ర జిల్లాల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జోనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె చిరంజీవి, జోనల్ సలహాదారు తిరుపతిరావు, ఉపాధ్యక్షుడు అల్లాడ త్రినాథరావు ఆధ్వర్యంలో విజయనగరంలో గురువారం ఉత్తరాంధ్ర జిల్లాల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఎన్నిక జరిగింది. సంఘం జిల్లా ప్రచార కార్యదర్శిగా ఎన్నికై న గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

కుట్టుశిక్షణ పరిశీలన

రేగిడి: స్థానిక ఐకేపీ కార్యాలయంలో డీఆర్‌డీఏ నిర్వహిస్తున్న మహిళల కుట్టుమిషన్ శిక్షణను ఎంపీడీఓ శ్యామలాకుమారి గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న 120 మందిలో మొదటి విడతగా 30 మందికి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. 90 రోజుల శిక్షణ పూర్తయిన అనంతరం కుట్టుమిషన్, ధ్రువీకరణ పత్రం అందజేయనున్నామని చెప్పారు.ఎంపీడీఓ వెంట ఏపీఎం బి.గోవిందరావు ఉన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు



రెవెన్యూ ఉద్యోగులతో సమావేశమైన ఆర్డీఓ ఆశయ్య


వంగర: రెవెన్యూ సిబ్బంది అవకతవకలకు పాల్పడినా, విధి నిర్వహణలో అలసత్వం వహించినా చర్యలు తప్పవని చీపురుపల్లి ఆర్డీఓ బి.ఆశ య్య హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఉద్యోగులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. రెవెన్యూ శాఖ సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారంటూ బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారని ఆర్డీఓ వెల్లడించారు. ఇక్కడి పరిస్థితి పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారని, రెవెన్యూ ఉద్యోగులు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే సహించేదిలేదని అన్నారు. డీటీ హరిరమణారావు, ఆర్ఐ రామారావు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

22న ఉచిత నేత్ర వైద్యశిబిరం


మెంటాడ: పెదమేడపల్లి గ్రామ సచివాలయం వద్ద ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ కార్యదర్శి రేవం త్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి సహకారంతో నిర్వహించనున్న ఈశిబిరానికి కంటి సంబంధిత సమస్యలున్న వారు వచ్చి తనిఖీలు చేయించుకోవాలని కోరారు. అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయించనున్నట్లు పేర్కొన్నారు. శిబిరానికి ఆధార్ కార్డు,ఆరోగ్యశ్రీ కార్డు తీసుకుని రావాలని సూచించారు.

ఇంకా పాద యాత్రలు, పరిశీలనలేనా..?

- ఎమ్మెల్యే, అధికారుల తీరుపై ప్రజల పెదవి విరుపు
- అసలే గుంతల రహదారి ఆపై తాగునీటి పైపుల మరమ్మతుల కోసం తవ్వకాలు



రద్దీగా ఉండే ఆర్టీసీ కాంప్లెక్స్‌జంక్షన్‌లో మూడు రోజుల క్రితం పైపులైన్ మరమ్మతుల కోసం రోడ్డును తవ్వి వదిలేసిన దృశ్యం



గురువారం మరోసారి పాదయాత్రగా వెళ్లి రహదారిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బేబీ నాయన, అధికారులు

బొబ్బిలి: పట్టణంలో 75 వేల మంది జనాభా ఉన్నారు.వీరితో పాటు చుట్టుపక్కల నాలుగు మండలాల నుంచి నిత్యం లక్షమందికి పైగా సందర్శించే పట్టణ కాలేజ్ రోడ్డు గుంతలతో దయనీయంగా మారి పాదచారులు, వాహనచోదకులు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. అయినా ఎమ్మెల్యే బేబీ నాయన కానీ, అధికారులు కానీ రహదారి బాగు కోసం చేసిన పని ఒక్కటీ కనిపించడం లేదని ప్రజలు విసిగివేశారి పోతున్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి రాజా కాలేజ్, కరెంటు ఆఫీసు, పశుసంవర్ధక శాఖ కార్యాలయం, గ్యాస్ గౌడౌన్, పూల్‌బాగ్ జంక్షన్, గొల్లవీధి, బైపాస్ రోడ్డు, దాడితల్లి ఆలయం, గొల్లపల్లి ప్రాంతాలకు వెళ్లే ప్రజలు నిత్యం ఏదో పనిమీద ఈ మార్గం గుండా ప్రయాణి స్తుంటారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే ఈరహదారిని పునరుద్ధరిస్తానని బేబీ నాయన ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు పాదయా త్ర చేసి హామీ ఇచ్చారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే చేయబోయే మొట్టమొదటి పని ఇదేనని అప్పటిలో చెప్పారు. కానీ ఎమ్మెల్యే అయ్యి ఏడాది పూర్తయినా కనీసం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిమ్మల్ని నమ్ముకుని ఓట్లేసిన పాపానికి రహదారిని ఇలానే వదిలేస్తారా అని ప్రశ్నిస్తున్నారు. కొద్ది నెలల క్రితం బుడా నుంచి నిధులు మంజూరయ్యాయని త్వరలోనే పనులం టూ మరోసారి ప్రజల్ని మోసం చేశారు. నేటికీ ఒక తట్టెడు రాయి కూడా వేయలేదు. భవన నిర్మాణ దారులు రోడ్డుపై గోతుల్లో తమ పాత ఇంటి వ్యర్థాలను వేయడం తప్ప, ఈ రోడ్డుకు మోక్షం కలిగింది లేదు.

పాదయాత్రా..? పరిశీలన యాత్రా..?:

గడచిన అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్‌కు చాలా రోజుల ముందు ఈరోడ్డులో పాదయాత్ర చేసిన నేటి ఎమ్మెల్యే బేబీ నాయన ఎమ్మెల్యే అయిన ఏడాది తర్వాత మళ్లీ ఈ దారిలో ప్రయాణించారు. రహదారిని మరోసారి పరిశీ లించడానికి ఎమ్మెల్యే బేబీ నాయన గురువారం తన అనుచరులు, అధికారులతో పాదయాత్రగా వెళ్లారు. రోడ్డును పరిశీలించి మళ్లీ ప్రతిపాదనలుతయారు చేయాలని అధికారులకు సూచించారు. పాదయాత్రలు, పరిశీల నలంటూ ఇలా ఎన్నాళ్లు మోసం చేస్తారంటూ ఈ రోడ్డులో ప్రయాణించే పాదచారులు, వాహన చోదకులు మండిపడుతున్నారు.

అసలే గుంతలు.. ఆపై తవ్వకాలు:

పట్టణంలోని కాలేజ్ రోడ్డు గుంతలమయంగా మారి ప్రయాణికులు, పాదచారులు అవస్థలు పడుతుంటే మున్సిపల్ పైప్‌లైన్ వాటర్‌లీకులతో గత మూడు రోజులుగా ఇక్కడ తవ్వకాలు జరిపి వదిలేశారు. దీంతో నిత్యం రద్దీగా ఉండే ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ వద్ద ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. దాదాపు 15 చోట్ల వాహనాలు కాదు కదా పాదచారులు కూడా ఇబ్బందులు పడేంత గుంతలున్నాయి. అయినా అధికారులు, ఎమ్మెల్యే పట్టించుకుని కనీసం గుంతలు కప్పేందుకు మరమ్మతులు చేయాలి కదానని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

శ్రీ చైతన్య అక్రమ విద్యా వ్యాపారాన్ని అడ్డుకోండి



ధర్నా చేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ కార్యవర్గం

బొబ్బిలి: స్థానిక ఫ్లైఓవర్ వద్ద ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ సాగిస్తున్న విద్యా వ్యాపారాన్ని అధికారులు అడ్డుకుని న్యాయం చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.నాగభూషణం డిమాండ్ చేశారు. గురువారం పాఠశాల ఎదురుగా ఏఐఎస్‌ఎఫ్ సభ్యులు ధర్నా చేశారు. పాఠశాలకు వచ్చిన పుస్తకాలు, యూని ఫాంను గేటు బయటే అడ్డుకున్నారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి మాట్లాడారు. యూనిఫాం, పుస్తకాలు వారి వద్దే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పాఠశాల యాజమాన్యం వేల రూపాయలు లూటీ చేస్తోందని మండిపడ్డారు. విద్యా సంవత్సరం రాకముందే అనేక అక్రమ అడ్మిషన్లు చేస్తున్నారని ఆరోపించారు. పుస్తకాలు, యూనిఫాం, పాకెట్‌ఫీజు, బిల్డింగ్ ఫీజు అంటూ అనేక రకాలుగా దోచుకుంటున్నారన్నారు. త్వరగా చెల్లించకపో తే మరింత ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ఈ అక్రమ వ్యాపారానికి జిల్లా విద్యాశాఖ అధికారులు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ.సుమన్, పట్టణ శ్రావణ్, కార్తీక్, హేమంత్, చరణ్, రోహిత్, నితిన్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

మిగులు సీట్ల భర్తీకి 23, 27న కౌన్సెలింగ్

బాడంగి: స్థానిక డాక్టర్ అంబేడ్కర్ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో 5, 6, 9వ తరగతుల్లో, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మిగులు, ఖాళీ సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ నిర్వహించేందుకు గురుకులాల జిల్లా కో–ఆర్డినేటర్ నుంచి ఆదేశాలు వచ్చాయని ప్రిన్సిపాల్ జి.వరప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో సీటు కోసం ప్రవేశ పరీక్ష రాసి సీటురాని వారు ఈనెల 23వ తేదీన ఉదయం 10 గంటలకు కొప్పెర్ల గురుకులంలో నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజ రు కావాలని సూచించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో సీటు కోసం ప్రవేశపరీక్ష రాసి సీటు రాని వారు 27వ తేదీన నిర్వహించనున్న కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని, విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాలని పేర్కొన్నారు. అలాగే 6,9వ తరగతుల్లో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు ఈనెల 23వ తేదీలోగా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, 25న కొప్పెర్ల గురుకులంలో ఆబ్జెక్టివ్ తరహాలో ప్రవేశ పరీక్ష ఉంటుందని స్పష్టం చేశారు.

మద్దువలస బాలికల గురుకులంలో..

వంగర: మండల పరిధి మద్దువలస డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు మిగులు సీట్లు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ రాధిక గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థినులు ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తులు గురుకులానికి అందించాలని, ఈనెల 25న ఉదయం 10 గంటలకు నెల్లిమర్ల గురుకులంలో నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాలని పేర్కొన్నారు. అయిదో తరగతిలో సీటు కోసం ప్రవేశ పరీక్ష రాసి సీటు రాని విద్యార్థినులు ఈనెల 22న చీపురుపల్లి గురుకులంలో నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశ పరీక్ష రాసి సీటు లభించని విద్యార్థినులు ఈ నెల 26న నెల్లిమర్ల గురుకులానికి కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని తెలిపారు.

రుణాలు, నిధుల వివరాలు ఇవ్వండి

రామభద్రపురం: మండలంలో డ్వాక్రా సంఘాలకు అందించిన రుణాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని మామిడివలస, రొంపల్లి టీడీపీ ఎంపీటీసీ సభ్యులు మడక తిరుపతినాయుడు, బవిరెడ్డి శంకరరావు వెలుగు కార్యాలయ సిబ్బందిని కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాయంలో గురువారం వెలుగు సిబ్బందితో సమావేశమయ్యారు. మండ లంలో స్త్రీనిధి, ఉన్నతి పథకం కింద సున్నా శాతం వడ్డీతో రుణాలు ఎంతమందికి, ఎంతెంత ఇచ్చారో పూర్తి వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రుణాలు ఎందుకు ఇస్తోందన్న విషయంపై అవగాహన కల్పిస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. డ్వాక్రా సంఘాల్లోని ఒక్కో సభ్యురాలు నుంచి డిపాజిట్ కింద రూ.310 చొప్పున వసూలు చేస్తున్నారని, ఆ డబ్బులు ఎంత ఉన్నాయో తెలియజేయాలన్నారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ వెలుగులో అవకతవకలు జరుగుతున్నాయని,నిధులు పక్కదారి పడుతున్నాయన్న ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయన్నారు.నిధులకు సంబంధిచి పూర్తి వివరాలు ఇవ్వకుంటే అవకతవకలు జరగడంతో పాటు నిధులు పక్కదారి పడుతున్నాయని ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేస్తామన్నారు. బూసాయవలస సర్పంచ్ గంట సాయి పాల్గొన్నారు.

తల్లికి వందనం వర్తింపజేయాలని నిరసన



విద్యార్థులతో కలిసి నిరసన తెలుపుతున్న మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు

రాజాం సిటీ: మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఇంజినీరింగ్ కార్మికుల పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తింపజేయాలని కార్మికుల యూనియన్ గౌరవాధ్యక్షుడు సీహెచ్ రామ్మూర్తినాయుడు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల పిల్లలతో కలిసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో పని చేస్తున్న కార్మికులను తల్లికి వందనం పథకానికి అనర్హులుగా ప్రకటించడం దారుణమని అన్నారు. ఇప్పటికై నా ప్రభుత్వం తమ పిల్లలకు తల్లికి వందనం పథకం వర్తింపచేయాలని కోరారు. కార్మికుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు హరిబాబు, అనిల్, మరియదాస్, ప్రసన్నలక్ష్మి, శ్రీనివాసరావు, భాస్కరరావు, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పిడితో అధిక దిగుబడి

మెంటాడ: పంట మార్పిడితో అధిక దిగుబడులు సాధించవచ్చని, రైతులు ఈ పద్ధతి పాటించాలని ఏరువాక కేంద్రం ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్త లక్ష్మణ్ సూచించారు. విజయనగరం ఏరువాక కేంద్రం, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని పెదచామాలాపల్లి గ్రామంలో రైతులకు గురువారం అవగా హన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలను సాగు చేసే విధానంలో మార్పులు అవసరమన్నారు పెదచామలాపల్లి పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది రైతులు సకాలంలో వరి నాట్లు వేయకపోవడం వల్ల దిగుబడులు తగ్గుతున్నాయని అన్నారు. వరిలో వెదజల్లే విధానం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని, మంచి దిగుబడి సాధించవచ్చని చెప్పారు. కలుపు నివారణకు విత్తనాలను వెదజల్లిన మూడు రోజుల లోపల ఫిటాక్లోర్ అనే మందును 60 మిల్లీ గ్రాములను 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరానికి పిచికారీ చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ సమాచారం కోసం రిలయన్స్ ఫౌండేషన్ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1800 419 8800ను సంప్రదించాలని చెప్పారు. రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు, సురేష్ పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



రంగప్పవలసలో పిల్లలకు ఎన్‌రోల్‌మెంట్ పత్రాలు అందజేస్తున్న ఎంఈఓ త్రినాథరావు

తెర్లాం: నిష్ణాతులైన ఉపాధ్యాయులు, అన్ని సదుపాయాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ఎంఈఓ జె.త్రినాథరావు తల్లిదండ్రులకు సూచించారు.గ్రామాల్లో బడిఈడు పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఉపాధ్యాయులు స్పెషల్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రంగప్పవలసలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ పాల్గొన్నారు. టీచర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి బడిఈడు పిల్లలను గుర్తించి, వారిని గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. మండలంలోని అన్ని జిల్లా పరిషత్, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారని ఎంఈఓ తెలిపారు.

సాగునీటి కాలువల్లో ఉపాధి పనులు చేయండి

రేగిడి: మద్దువలస, తోటపల్లి సాగు నీటి పిల్ల కాలువల్లో ఉపాధి హామీ పథకం పనులు చేసుకోవాలని ఏపీఓ ఎస్. హరనాథ్ వేతనదారులకు సూచించారు. మండలంలోని లచ్చారాయపురం, నాయిరాలవలస తదితర గ్రామాల్లో చేపడు తున్న ఉపాధి పను లను గురువారం ఆయన పరిశీలించారు. వేతనదారులతో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో భాగంగా సాగునీటి కాలువల్లో పూడిక, తుప్పల తొలగింపు పనులు చేసుకుంటే ఖరీఫ్‌లో పంట పొలాలకు సక్రమంగా సాగునీరందుతుందన్నారు. అలాగే రైతులు మామిడితోటల్లో కందకాలు తవ్వాలని సూచించారు.

యోగా జీవితంలో భాగం కావాలి



రాజాం సిటీ: యోగా చేస్తున్న జీఎంఆర్ ఐటీ సిబ్బంది

రాజాం సిటీ: యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని జీఎంఆర్ ఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ఎల్.వి. ఆర్.ఎస్.వి.ప్రసాద్ అన్నారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జీఎంఆర్ ఐటీలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న యోగా శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో దోహదపడుతుందని చెప్పారు. రోజూ కనీసం అర్ధగంటపాటు యోగా సాధన చేయాలని అన్నారు.

విద్యార్థులకు అవగాహన

రేగిడి: మండలంలోని రేగిడి, ఏ.వి.పురం గురుకుల పాఠశాల, లింగాలవలస తదితర ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు యోగాపై పీడీలు, పీఈటీలు గురువారం అవగాహన కల్పించారు. విద్యార్థులతో ఆసనాలు వేయించారు. రోజూ ఉదయం లేచిన వెంటనే కనీసం అర్ధగంటపాటు యోగా చేయాలని పాఠశాల హెచ్‌ఎం సూచించారు.